
సైంటిస్ట్
మిస్ మాధురి
MVS PUBLICATIONS
మధుబాబు

# సైంటిస్ట్ మిస్ మాధురి

*( ఎ షాడో స్పై థ్రిల్లర్ )*

---


**రచన:**

**మధుబాబు**

*© Author*
*© Madhu Baabu*
*This digital book is published by -*

*కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.*

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

# సైంటిస్ట్ మిస్ మాధురి

ఆరోజు అటమిక్ రీసెర్చ్ స్పేస్ ఏవియేషన్ డిపార్టుమెంటంతా చాలా బిజీగా వుంది. కంప్యూటర్లన్నీ టక, టకా పనిచేస్తున్నాయి. కొంతమంది కంప్యూటర్లు సప్లయి చేసిన ఇన్‌ఫర్మేషన్నును ఎనలైజ్ చేస్తున్నారు. మరి కొంతమంది రేడియో ట్రాన్స్‌మీటర్ల ముందు కూర్చుని ఆదేశాలను పంపుతున్నారు. ఏవియేషన్ బ్లాకు పైన కనస్ట్రక్ట్ చేయబడిన 'జయింట్ సైజ్' రాడార్ గిరగిరా తిరుగుతూ ఆకాశాన్ని పరిశీలిస్తున్నది.

ఆకాశమంతా కారు మేఘాలతో నిండి వుంది. సన్నని వానజల్లు తెరిపి లేకుండా పడుతున్నది. ఉరుములు మెరుపులతో వాతావరణం బీభత్సంగా వుంది.

సరిగ్గా ఉదయం 8-15 నిముషాలకు 'స్పేస్'లో ఒక స్ట్రేంజి ఆబ్జెక్టును డిటెక్ట్ చేసింది ఆ రాడార్. ఫ్లయింగ్ సాసర్‌లా కనిపిస్తున్న ఆ ఆకారం సూటిగా భారతదేశంలో... పడే

అవకాశాలు వున్నట్లు గమనించి కంప్యూటర్లు ఆటోమాటిక్ డేంజర్ ఎలర్ట్ సిగ్నల్సు పంపించాయి.

అందుకనే ఆ హడావుడి అంతా.

దేశంలో వున్న రాడార్ స్టేషన్లన్నీ ఎలర్ట్ చెయ్యబడ్డాయి. ఒక్కక్షణం కూడా కనుమరుగు కానీయకుండా అబ్సర్వేటరీలన్నీ ఆ 'వస్తువు' గమనాన్ని పరిశీలిస్తున్నాయి. మన సముద్రజలాల్లో తిరుగుతున్న షిప్‌లన్నిటికీ వార్నింగ్ లు ఇవ్వబడ్డాయి. విమానాల నన్నిటికీ, ఫ్లయిట్స్ ఆపి చేరువలోనున్న ఎయిరోడ్రోంస్‌లో దిగిపొమ్మని ఆదేశాలు పంపబడ్డాయి.

సరిగ్గా 8-20 నిముషాలకు ఆ 'ఆకారం' స్పేస్ నుంచి భూమి వైపు దిగటం ప్రారంభించింది. వాతావరణం అనుకూలంగా లేకపోయినప్పటికీ మన ఎలక్ట్రానిక్ టెలిస్కోపులు భూమిపైకి దూసుకు వస్తున్న ఆ అబ్జెక్ట్‌ను ట్రేస్ చెయ్యగలిగాయి. దాని వేగం, దిగే యాంగిలు, లెక్కలు కట్టి మన దేశంలోనే, మధ్యప్రదేశ్ ప్రాంతంలో పడవచ్చని తెలుపగలిగాయి.

8-23 నిముషాలకు ఆ ఆబ్జెక్ట్ మధ్యప్రదేశ్ అరణ్యాలలో వున్న బింగో సరస్సులో పడింది.

## 2

బద్ధకంగా కాంప్ కాట్ మీద అటూ ఇటూ దొర్లాడు ప్రొఫెసర్ ఈశ్వర్. ఆ రోజు అతనికి రిలీఫ్. ఎంత లేటుగా లేచినా ఫరవాలేదనుకుంటూ మళ్ళీ ముసుగు పెట్టుకొని పడుకున్నాడు.

దూరంగా ఏదో శబ్దం వినరావటంతో అతనికి నిద్రాభంగమయింది. విసుగ్గా పక్కకు తిరిగి పడుకున్నాడు, ప్లేనేదో పోతోందనుకుంటూ.

అది బింగో సరస్సుకు ఐదు మైళ్ళ దూరంలో వున్న ఒక ఎక్స్పెరిమింటల్ కాంప్. బింగో సరస్సు చుట్టూ వున్న కొండల్లో 'యురేనియం' గనులున్నట్లు ప్రభుత్వం జరిపిన ప్రాథమిక పరిశోధనల వలన వెల్లడయింది. నిశితంగా పరీక్షించటం కోసం భారత ప్రభుత్వం నలుగురు జియలాజికల్ సైంటిస్టులను అక్కడికి పంపింది.

ఆ నలుగురు సైంటిస్టులూ కలిసి అప్పటికి వారం రోజులనుంచి పరిశోధనలు చేస్తున్నారు. ఈరోజు సర్వే వంతు ప్రొఫెసర్ నాగరాజుది. ప్రొఫెసర్ చంద్రకాంత్, కుమారి మాధురి అక్కడికి కొంత దూరంలో వున్న టెంపరరీ లాబరేటరీలో శాంపిల్స్ ను ఎనలైజ్ చెయ్యటానికి పోయారు.

"బజ్‌జ్" మంటూ మోగింది ఆ టెంట్‌లో వున్న రేడియో ట్రాన్స్‌మీటరు. చిరాకుగా లేచి రిసీవర్ ఎత్తి సర్క్యూట్ ఆన్ చేశాడు ప్రొఫెసర్ ఈశ్వర్.

"హలో, కాంప్ ఎ? దిసీజ్ నాగరాజు, కాలింగ్ ఫ్రమ్ బి?" ఆందోళనగా అన్నది ఒక కంఠం.

ప్రొఫెసర్ ఈశ్వర్ చిరాకంతా ఒక్క క్షణంలో మాయమయింది. ఏదో జరిగి వుంటుంది. లేకపోతే నాగరాజు అంత ఆందోళనగా మెస్సేజ్ పంపడు.

"యస్ దిసీజ్ కాంప్ ఎ! ఈశ్వర్ హియర్! గో ఆన్ ఓవర్!" అంటూ రిసీవింగ్ కెనాల్ ఓపెన్ చేశాడు.

“ఈశ్వర్ గారూ! కొన్ని నిముషాల క్రితం ఒక ఫ్లయింగ్ సాసర్ లాంటి ఆకారం బింగో సరస్సులో పడింది. దాని తాకిడికి సరస్సంతా అల్లకల్లోలమైపోయింది. కొద్దిక్షణాలు నీటిమీదే వుంది. క్రమంగా ఒడ్డుకు చేరింది. లోపలినుంచి కొన్ని విచిత్రమైన ఆకారాలు బయటికి వచ్చాయి. ప్రస్తుతం అవి ఆ తీరమంతా పరిశోధిస్తున్నాయి మన కాంపు నుంచి నాకు క్లియర్‌గా కనిపించకపోయినా, వాళ్ళు మనుష్యులు మాత్రం కాదని నిశ్చయంగా చెప్పగలను. అవి ఇటువైపే బయలుదేరుతున్నాయి. ఇంకా కొద్ది దూరం వస్తే వాటికి మన కాంపు కనబడుతుంది. నన్నేం చెయ్యమంటారు?” అన్నాడు ప్రొఫెసర్ నాగరాజు.

ప్రొఫెసర్ ఈశ్వర్ క్షణకాలం ఆలోచనలో మునిగిపోయాడు. అయితే తను విమానమనుకున్నది ఈ ఫ్లయింగ్ సాసర్ చేసిన శబ్దాన్ని విని అయివుంటుంది.

"నాగరాజు! మీరేం కంగారు పడకండి. నేను మన ప్రభుత్వానికి వెంటనే రిపోర్టు చేస్తాను. అంతవరకూ మీరు జాగ్రత్తగా వాటిని కనిపెడుతూ వుండండి." అన్నాడు.

నాగరాజు కనెక్షన్ తీసివేసి షార్ట్‌వేవ్ సర్క్యూట్ ఆన్ చేశాడు. ఎందుకైనా మంచిదని 'డిస్ట్రెస్ సిగ్నల్ ఇచ్చాడు.

"మేడే-మేడే-బింగో ఎక్స్‌పెరిమెంటల్ కాంప్ కాలింగ్... కెన్ ఎనీ ఒన్ హియర్ మీ?" అర్జెంటుగా ఎవరితోనైనా సరే మాట్లాడి, వచ్చే ప్రమాదాన్ని తెలియచేయాలని ఆతృత పడసాగాడు.

మళ్ళీ నాగరాజు సర్క్యూట్ ఓపెన్ అయింది. ఈసారి ఎటువంటి గుర్తింపులూ లేకుండానే నాగరాజు చెప్పుకుపోతున్నాడు.

"ఈశ్వర్ గారూ, అదుగో - వాళ్ళు మన కాంప్ చూసి ఇటే వస్తున్నారు. మనుష్యులు కాదు పిశాచాలు. ముఖానికి పెద్దపెద్ద తొండం లాంటివి వున్నాయి... కాళ్ళు పశువులకున్నట్లు వుండి గిట్టలున్నాయి. అదిగో - దగ్గిరకు వచ్చేశాయి. అబ్బ... ఏమిటి ఈ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=386**